పర్ణశాల పీహెచ్‌సీని సందర్శించిన డాక్టర్ రేణుకారెడ్డి

మాట్లాడుతున్న అసిస్టెంట్ డైరెక్టర్ నాగయ్య

పర్ణశాల, మార్చి 20: మలేరియా, ఫైలేరియా అసిస్టెంట్ డైరెక్టర్ నాగయ్య బృందం పర్ణశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం సందర్శించింది. డాక్టర్ రేణుకారెడ్డితో మలేరియా డెంగ్యూ కేసుల గురించి చర్చించారు. అనంతరం రక్త పరీక్ష కేంద్రాన్ని పరిశీలించి సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం మలేరియా కేసు నమోదు అయిన పులిగుండాల గ్రామాన్ని సందర్శించి వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. వారికి కీటక జనతా వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ కుమారస్వామి, సబ్ యూనిట్ ఆఫీసర్ ధర్మారావు, మలేరియా టెక్నికల్ సూపర్‌వైజర్ రామకృష్ణ, హెల్త్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, ఎల్‌టీ మురళీ, సురేష్ పాల్గొన్నారు.

అస్తవ్యస్తంగా మినరల్ వాటర్ ప్లాంట్స్

మణుగూరు టౌన్, మార్చి 20: మణుగూరు పట్టణంలోని ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్లు అస్తవ్యస్తంగా నిర్వహిస్తున్నారని బీఆర్ఎస్ మండల కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు ఆరోపించారు. ఏళ్ల నాటి నుంచి వాడుతున్న వాటర్ డబ్బాలను అవే అవే వాడుతున్నారని, వాటిలో క్రిమికీటకాలు చేరి ప్రజల ఆరోగ్యాలు క్షీణిస్తున్నాయన్నారు. అధిక జనాభా మినరల్ వాటర్‌పైనే ఆధారపడి జీవిస్తున్న సందర్భంగా దీన్ని అదునుగా చేసుకొని వారి ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోయిందని, నిబంధనలు పాటించని వాటర్ ప్లాంట్లపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

సీఎంపీఎఫ్ చెక్కులు అందజేత

మణుగూరు టౌన్, మార్చి 20: మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజాభవన్‌లో మణుగూరు మండలానికి చెందిన సీఎంపీఎఫ్ లబ్ధిదారులకు రూ.11,38,000 విలువైన చెక్కులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గురువారం అందజేశారు. కార్యక్రమంలో పిరినకి నవీన్, శివ సైదులు, సౌజన్య, కూచిపూడి బాబు పాల్గొన్నారు.

మాలలను అణిచివేయాలని చూస్తున్న కాంగ్రెస్

నిరసన తెలుపుతున్న మాలమహానాడు నాయకులు

మణుగూరు టౌన్, మార్చి 20: మార్చి 18న అంబేద్కర్ వాదులకు చీకటి రోజు అని, వర్గీకరణ ద్వారా మాలలను పూర్తిగా అణిచివేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోందని, రానున్న రోజుల్లో కాంగ్రెస్‌ను బొందపెడతామని మణుగూరు మండల మాలమహానాడు నాయకులు హెచ్చరించారు. దళితులను విభజించి రాజ్యాంగం కల్పించిన సమాన అవకాశాలను రాజ్యాంగ విరుద్ధంగా మాలలకు దక్కకుండా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రానున్న రోజుల్లో బొందపెడతామన్నారు. గురువారం మణుగూరులోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. కార్యక్రమంలో వేర్పుల నరేష్, బూర్గుల సతీష్, వేర్పుల సురేష్, దాసరి వెంకట్, బూర్గుల సంజీవరావు, ముల్క నరేష్, వేమూరి రవి, పప్పు ప్రసాద్ పాల్గొన్నారు.

జుగుణమ్మకు నగదు అందజేత

జుగుణమ్మకు నగదు ఇస్తున్న ఎస్ఐ రాజేందర్

కరకగూడెం, మార్చి 20: మండలంలోని కుర్నవల్లి గ్రామానికి చెందిన జుగుణమ్మ తన బ్యాంకు ఖాతాలో ఉన్న నగదు రూ. 28 వేలు వేరే వారి ఖాతాలో జమకావడంతో కొద్ది రోజులుగా బ్యాంకు చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకుండా పోయింది. విసుగు చెందిన సదురు మహిళ పోలీస్‌స్టేషన్‌లో తన సమస్యను ఎస్ఐ రాజేందర్‌కు వివరించడంతో స్పందించిన ఎస్ఐ జుగుణమ్మ నగదు ఎవరి ఖాతాలో జమయ్యాయే తెలుసుకుని సంబంధిత బ్యాంకు అధికారులతో మాట్లాడి పోలీస్‌స్టేషన్‌లో జుగుణమ్మకు నగదు అందజేశారు. సదురు మహిళ, కుటుంబ సభ్యులు ఎస్ఐకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పచ్చదనం.. పరిశుభ్రత.. అదృశ్యం

పచ్చదనం-పరిశుభ్రత.. కేసీఆర్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిచ్చిన అంశాల్లో ఇదొకటి. పల్లె పల్లెనా పచ్చదనంతో, పరిశుభ్రతతో కళ కళ లాడేలా అప్పటి ప్రభుత్వం శ్రద్ధ చూపింది. కాంగ్రెస్ సర్కారు వచ్చాక పరిస్థితి పూర్తిగా తలకిందులైంది. పచ్చదనం.. పరిశుభ్రత.. రెండూ మాయమయ్యాయి. హరిత హారం మొక్కలకు/చెట్లకు పోయడానికి నీళ్లు లేవు. నీళ్లున్నా కూడా పోయడానికి పంచాయతీ సిబ్బంది/వన సేవకులు లేరు. ప్రకృతి వనాల్లోని మొక్కలు/చెట్లు ఎండిపోతున్నాయి. పంచాయతీలకు నిధుల కొరత కారణంగా పారిశుధ్య కార్మికులకు వేతనాలు అందడం లేదు. దీంతో, వారు విధులకు హాజరవడం లేదు. తెలంగాణ ఉద్యమాన్ని ప్రధాన భూమికగా నిలిచిన 'నీళ్లు-నిధులు-నియామకాలు' సమస్య మళ్లీ మొదటి కొచ్చిందనడానికి ఈ రెండు ఫొటోలే నిదర్శనాలు.

దమ్మపేట: మల్లారం పల్లె ప్రకృతివనంలో ఎండిపోతున్న మొక్కలు

అశ్వారావుపేట రూరల్: రహదారి పక్కన పేరుకుపోయిన చెత్త

దమ్మపేట మండలంలో..

దమ్మపేట మండలంలోని 31 పంచాయతీల్లో 90కి పైగా ప్రకృతి వనాలను, బృహత్ పల్లె ప్రకృతి వనాన్ని కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఒకప్పుడు కళకళలాడిన ఇవి.. ఇప్పుడు వెలవెలబోతున్నాయి. నీరు అందక ఎండిపోతున్నాయి. ఈ పరిస్థితి ఎందుకు ఏర్పడిందని ఎంపీడీవో రవీందర్ రెడ్డిని 'నమస్తే' ఆరా తీసింది. ''పల్లె ప్రకృతి వనాల్లోని మొక్కలు ఎండిపోతున్నాయనే విషయం మా దృష్టికి వచ్చింది. పంచాయతీలకు నిధుల కొరత కారణంగానే పల్లె ప్రకృతి వనాలపై దృష్టి సారించలేకపోతున్నాం'' అని చెప్పారు.

అశ్వారావుపేట మండలంలో..

అశ్వారావుపేట రూరల్, మార్చి 20: పంచాయతీలకు ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదు. ఈ కారణంగా పారిశుధ్య కార్మికులకు దాదాపు ఐదు నెలలుగా వేతనాలు అందడం లేదు. మండలంలోని రెడ్డిగూడెం పంచాయతీలో రెడ్డిగూడెం, సుద్దగోతులగూడెం, బండారుగూడెం గ్రామాలు ఉన్నాయి. వేతనాలు అందకపోవడంతో ముగ్గురు పారిశుధ్య కార్మికులు పని మానేసి, వ్యవసాయ కూలీలుగా మారారు. రోడ్ల వెంట చెత్తాచెదారం పేరుకుపోయింది. ఫలితంగా దోమలు ప్రబలుతున్నాయి, జ్వర పీడితులు పెరుగుతున్నారు.

రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో చైతన్య

దుమ్ముగూడెం, మార్చి 20: ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని భద్రాచలం డిప్యూటీ డీఎంహెచ్‌వో చైతన్య వైద్య సిబ్బందిని ఆదేశించారు. మండల పరిధిలోని నర్సాపురం పీహెచ్‌సీని డిప్యూటీ డీఎంహెచ్‌వో సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రికార్డులు, రిజిస్టర్లు తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ప్రసవాలు, గర్భిణులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. క్షయవ్యాధి బాధితులకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ పురోగతి, పీహెచ్‌సీలో అవసరమైన పరికరాలు, అవసరమైన రిపేర్ల వివరాలు తెలుసుకుని వెంటనే అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం వైద్యసిబ్బందితో సమావేశం నిర్వహించి సమయపాలన పాటించాలని, రోగుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

రాక్షసుడిగా మారిన కొడుకు..

ఉరి బిగించి చంపిన తల్లి

లక్ష్మీదేవిపల్లి, మార్చి 20: రాక్షసుడిగా మారిన కొడుకును కని పెంచిన ఆ తల్లి భరించలేకపోయింది. గుండెను రాయి చేసుకుని, తన చేతులతోనే అతడి మెడకు ఉరి బిగించి చంపింది. మండలంలోని ఎదురుగడ్డ గ్రామానికి చెందిన ఎల్కపల్లి రాజ్‌కుమార్(40) మద్యానికి బానిసగా మారాడు. రోజూ మద్యం తాగేవాడు. ఆ మత్తులోనే ఇంటికి వచ్చి తల్లిని, భార్యను, కొడుకును కొడుతూ, తిడుతూ చిత్రహింసలు పెడుతున్నాడు. వారు ముగ్గురూ కొన్నాళ్ల నుంచి భరిస్తున్నారు. అతడి తల్లి ఇక భరించలేకపోయింది. తన గుండెను రాయి చేసుకుంది. అతడు రోజులాగానే మద్యం మత్తులో గురువారం ఇంటికి వచ్చాడు. ఆ తల్లి.. అతడి కాళ్లు, చేతులు కట్టేసింది. చీరెతో గొంతుకు ఉరి బిగించి చంపింది. స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఎస్సై రమణారెడ్డి అక్కడికి వెళ్లారు. వివరాలు తెలుసుకుని, కేసు నమోదు చేశారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న ట్రాన్స్‌కో డీఈ జీవన్‌కుమార్

దుమ్ముగూడెం, మార్చి 20: మండల పరిధిలోని తూరుబాక, రామకృష్ణాపురం, నర్సాపురం, సీతారాంపురం, రేగుబల్లి గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ట్రాన్స్‌కో డీఈ జీవన్‌కుమార్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో లోవోల్టేజీ సమస్యను నివారించేందుకు వీటిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో నిరంతరాయంగా విద్యుత్ అందించడమే తమ శాఖ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఏడీఈ ప్రభాకర్‌రావు, ఏఈ మోహనరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ లౌకిక సందేశ్ యాత్ర

ఇల్లెందు, మార్చి 20: భగత్‌సింగ్ లౌకిక సందేశ్ యాత్రను జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్ర నాయకుడు ఏజే రమేష్ కోరారు. స్థానిక బుగ్గవాగు వద్ద భగత్‌సింగ్ విగ్రహానికి గురువారం పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆయన మాట్లాడుతూ.. దేశ దాస్య శృంఖలాలను తెంచేందుకు భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజగురు తమ యవ్వనంలోనే ఉరికంబం ఎక్కారని అన్నారు. వారి ప్రాణ త్యాగాన్ని గుర్తు చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో మూడు రోజులపాటు గ్రామ గ్రామానా, వాడ వాడలా 'భగత్‌సింగ్ లౌకిక సందేశ్ యాత్ర' నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దీనిని ప్రజలంతా జయప్రదం చేయాలని కోరారు. పార్టీ నాయకులు అబ్దుల్ నబి, ఆలేటి కిరణ్, కృష్ణ, మన్నెం మోహన్‌రావు, సుల్తానా, సంధ్య, మరియా తదితరులు పాల్గొన్నారు.

టీబీని నివారిద్దాం..

ఆళ్ళపల్లి, మార్చి 20: మండల పరిధిలోని అడవి రామవరం పంచాయతీలో గురువారం ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం సందర్భంగా వైద్యురాలు సంఘమిత్ర ఆధ్వర్యంలో హెల్త్‌క్యాంప్ నిర్వహించారు. గ్రామంలోని టీబీ, జ్వరపీడితులు, దగ్గు, జలుబు ఉన్న వారిని పరీక్షించి అవసమైన మందులు అందజేశారు. అనంతరం వారికి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

భద్రాచలం, మార్చి 20: భద్రాచలం దివ్యక్షేత్రంలోని బేడా మండపంలో అర్చకులు గురువారం స్వామివారికి నిత్యకల్యాణం నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్య బలిహరణ, నిత్యపూజలు జరిపారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసాదాలు, శేష వస్త్రాలు అందజేశారు. కార్యక్రమంలో అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

రామాలయం హుండీ ఆదాయం రూ.1.14 కోట్లు

హుండీ క్కిస్తున్న ఆలయ సిబ్బంది, ఉద్యోగులు

భద్రాచలం, మార్చి 20: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఆలయ హుండీలను గురువారం ఆలయ ఈవో రమాదేవి సమక్షంలో లెక్కించారు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామికి భక్తులు అందించిన కానుకలను ఆలయ సిబ్బంది, ఉద్యోగులు లెక్కించగా రూ.1,14,60041 వచ్చినట్లు ఈవో తెలిపారు. హుండీలో నగదుతో పాటు బంగారం 133 గ్రాములు, వెండి 1262 గ్రాములు ఆభరణాల రూపంలో వచ్చాయన్నారు. కెనడా 50 డాలర్లు, యూఎస్ 293 డాలర్లు, సింగపూర్ 7 డాలర్లు, యూరోస్ 10, బ్యాంక్ ఆఫ్ మలేషియా 50 రింగ్ ఇట్స్, చైనా 5 యువన్, కతర్ రియట్ 2, సౌదీ అరేబియా 1 రియల్, నేపాల్ 5 రూపీస్, యూనైటెడ్ ఎమిరేట్స్ 10 దిరమ్స్ వచ్చాయన్నారు. వీటిని ఆలయ ఈవో ఎస్‌బీఐ బ్యాంకు అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

అంకురార్పణ నిలిపివేసిన ఘటనపై విచారణ

భద్రాచలం, మార్చి 20: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో గత శుక్రవారం అంకురార్పణ కార్యక్రమాన్ని ఆలయ అర్చకబృందం అర్ధాంతరంగా నిలిపివేసిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. ఈ ఘటనకు సంబంధించి రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణవేణి గురువారం విచారణ నిర్వహించారు. ఆలయ అర్చకబృందం, ఆలయ ఈవోతో పాటు ఆలయ ఉద్యోగులను ఈ వివాదంపై పూర్తి వివరాలను వీడియో ఆధారంగా రికార్డ్ చేశారు. ఇదిలా ఉండగా విచారణకు వచ్చిన అసిస్టెంట్ దేవాదాయ, ధర్మాదాయశాఖ కమిషనర్ కృష్ణవేణి రాకను గోప్యంగా ఉంచారు. ఇక్కడ వీడియో ఆధారంగా వివరాలను సేకరించిన ఆమె నివేదికను రాష్ట్ర కమిషనర్‌కు నివేదించనున్నట్లు తెలిసింది.

నాగుపల్లిలో కార్డెన్ సెర్చ్

కార్డెన్ సెర్చ్‌లో దమ్మపేట, అశ్వారావుపేట పోలీసులు

దమ్మపేట, మార్చి 20: మండలంలోని నాగుపల్లిలో గురువారం దమ్మపేట, అశ్వారావుపేట పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. సరైన ధ్రువపత్రాలు లేని 32 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గ్రామస్తులతో ఎస్సై సాయికిషోర్ రెడ్డి మాట్లాడుతూ.. గంజాయి తదితర మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలన్నారు. అనుమానితులు ఎవరైనా కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

భద్రాద్రి రామాలయంలో పనిచేయని లిఫ్ట్

పనిచేయని లిఫ్ట్ ఇదే

భద్రాచలం, మార్చి 20: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో దివ్యాంగులు, వృద్ధులకు ఏర్పాటు చేసిన లిఫ్ట్ పనిచేయకపోవడంతో దర్శనం కోసం వచ్చిన వారికి ఇబ్బందులు తప్పడం లేదు. గురువారం దర్శనానికి వచ్చిన దివ్యాంగులు, వృద్ధులు లిఫ్ట్ సౌకర్యం లేకపోవడంతో రామయ్యను దర్శించుకునేందుకు నానా అవస్థలు ఎదుర్కొన్నారు. ఈ లిఫ్ట్ గతంలో సైతం మరమ్మతులకు గురికావడంతో అధికారులు తాత్కాలిక మరమ్మతులు చేపించడంతో మరోసారి పనిచేయకుండా పోయింది. ఇప్పటికైనా లిఫ్ట్ మరమ్మతులు శాశ్వతంగా ఉండేలా చూడాలని పలువురు భక్తులు కోరుతున్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

నిత్యావసర సరుకులు అందిస్తున్న దృశ్యం

భద్రాచలం, మార్చి 20: భద్రాచలంలో యశోద పరివర్తన ఫౌండేషన్ సేవాసమితి నిర్వహణలో వృద్ధులు, దివ్యాంగులకు బియ్యం, కందిపప్పు, కూరగాయలను రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం తరపున గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు భూషణరావు మాట్లాడుతూ.. యశోద ఫౌండేషన్ సేవలను కొనియాడారు. గోళ్ల భూపతిరావు మాట్లాడుతూ.. పేదలకు సహాయం చేయడం తమ బాధ్యతగా నిర్వహిస్తామని తెలిపారు. ఫౌండేషన్ అధ్యక్షుడు కొమరగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. విశ్రాంత ఉద్యోగులు చేసిన సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు.

కారుణ్య నియామక పత్రాలు అందజేత

కొత్తగూడెం సింగరేణి, మార్చి 20: సింగరేణి ఉద్యోగుల వారసులు ముగ్గురికి కారుణ్య నియామక పత్రాలను కొత్తగూడెంలోని ప్రధాన కార్యాలయంలో జీఎం (పర్సనల్ వెల్ఫేర్) కవితానాయుడు గురువారం తన చాంబర్‌లో అందజేశారు. ఏజీఎం రాజేంద్రప్రసాద్, డీవైపీఎం సుశీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చెక్కుబౌన్స్ కేసులో జైలు

భద్రాచలం, మార్చి 20: చెల్లని చెక్కు కేసులో భద్రాచలం ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ శివనాయక్ గురువారం ఒక వ్యక్తికి జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు. పట్టణంలోని మెడికల్ కాలనీకి చెందిన జయంతి రామాచారికి చర్ల రైస్‌పేటకు చెందిన కోటేరు శ్రీనివాసరెడ్డి చెక్కు ఇవ్వగా బౌన్స్ అయ్యింది. ఈ కేసు విషయమై గురువారం బాధితునికి శ్రీనివాసరెడ్డి రూ.9 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని, అలాగే ఏడాది జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. బాధితుని తరపున బీవీ కార్తీక్ వాదనలు వినిపించారు.

నేడు హుండీ లెక్కింపు

భద్రాచలం, మార్చి 20: భద్రాచలంలోని ఆర్టీసీ ఇన్‌గేటు వద్ద ఉన్న కనకదుర్గ అమ్మవారి ఆలయంలో శుక్రవారం ఆలయ హుండీ లెక్కింపు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి తెలిపారు. అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఆలయానికి సంబంధించిన వివిధ వేలంపాటలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ఉండేటి ప్రసాద్‌కు నివాళి

టేకులపల్లి, మార్చి 20: టేకులపల్లి మాజీ వైస్ ఎంపీపీ ఉండేటి ప్రసాద్ బుధవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. మండలంలోని సులానగర్‌లో ప్రసాద్ మృతదేహాన్ని ఎమ్మెల్యే కోరం కనకయ్య, బీఆర్ఎస్ తదితర పార్టీల నాయకులు సందర్శించి నివాళులర్పించారు.

మునగ సాగుపై అవగాహన

ఉపాధి కూలీలతో మాట్లాడుతన్న అనురిక

పాల్వంచ రూరల్, మార్చి 20: మునగ సాగు ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చని వ్యవసాయ శాఖ సహాయ అధికారి అనురిక చెప్పారు. మునగ సాగుపై మండలంలోని రాజాపురం(కిన్నెరసాని)లో గురువారం రైతులకు, ఉపాధి హామీ కూలీలకు గురువారం అవగాహన కల్పించారు. మునగ ఆకు, చెట్టుతో అధిక ప్రయోజనాలు ఉన్నందున ఈ సాగు లాభదాయకంగా ఉంటుందని వివరించారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

ఇల్లెందు రూరల్, మార్చి 20: మండలంలోని సుభాష్‌నగర్ పంచాయతీ మెయిన్ రోడ్డు ఏరియాలో చలివేంద్రాన్ని పంచాయతీ కార్యదర్శి రజనీకాంత్ గురువారరం ప్రారంభించారు.

జూలూరుపాడు, మార్చి 20: మండలంలోని పడమటనర్సాపురం పంచాయతీ కార్యాలయం ముందు చలివేంద్రాన్ని కార్యదర్శి ఏర్పాటు చేశారు. మొదటి రోజున మజ్జిగ కోసం పెరుగు డబ్బాను గ్రామస్తుడు ఖాజా రమేష్ సమకూర్చారు.

ఠానూనాయక్‌కు నివాళి

ఇల్లెందు రూరల్, మార్చి 20: నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఎదురొడ్డి పోరాడిన ధీరుడు జాటోత్ ఠానూనాయక్ వర్ధంతి సందర్భంగా ఆయనకు సేవాలాల్ సేన నియోజకవర్గ నాయకుడు భూక్యా సురేష్‌నాయక్ నివాళి అర్పించారు. మండలంలోని ఒడ్డుగూడెంలో గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు కొర్ర రమేష్, మోహన్, అశోక్‌కుమార్, నరేష్, వీరు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

ఇల్లెందు రూరల్, మార్చి 20: సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులందరినీ యాజమాన్యం పర్మినెంట్ చేయాలని ఎస్‌సీసీడబ్ల్యూయూ రాష్ట్ర కోశాధికారి కొండపల్లి శ్రీనివాస్ కోరారు. ఇల్లెందు సీహెచ్‌పీలో గురువారం సింగరేణి రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు. కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని కాంగ్రెస్ ఇచ్చిన ఎన్నికల హామీని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు ఆదెర్ల అంజయ్య, మహేందర్, లక్ష్మణ్, సాయికుమార్, జ్ఞానయ్య, గణేష్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ సేవలు ప్రారంభం

ఇల్లెందు, మార్చి 20: ఇల్లెందు ప్రభుత్వ వైద్యశాల డయాలసిస్ వార్డ్‌లో అదనంగా మూడు డయాలసిస్ బెడ్లను, ఫిజియోథెరపీ సేవలను ఎమ్మెల్యే కోరం కనకయ్య గురువారం ప్రారంభించారు. డీసీహెచ్‌ఎస్ డాక్టర్ రవిబాబు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ హర్షవర్ధన్ పాల్గొన్నారు.

ఆరు 'గ్యారెంటీల'ను విస్మరించిన బడ్జెట్

ములకలపల్లి, మార్చి 20: ఆరు గ్యారంటీలను రాష్ట్ర బడ్జెట్ విస్మరించిందని సీపీఎం నాయకుడు అన్నవరపు కనకయ్య విమర్శించారు. పార్టీ స్థానిక కార్యాలయంలో గురువారం మండల కమిటీ సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల హామీలకు బడ్జెట్ కేటాయింపుల్లేవని విమర్శించారు. నాయకులు ముదిగొండ రాంబాబు, పొడియం వెంకటేశ్వర్లు, మ ఆలోత్ రావుజా, ఊకంటి రవికుమార్, నిమ్మల మధు, మంచాల సారయ్య తదితరులుపాల్గొన్నారు.

ఎస్సీలకు 20శాతం రిజర్వేషన్ కల్పించాలి

ఇల్లెందు, మార్చి 20: మాల మహానాడు ఇల్లెందు పట్టణ కమిటీని గురువారం జరిగిన సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకుంది. అధ్యక్షుడిగా వేమూరి సాల్మన్‌రాజ్, ఉపాధ్యక్షుడిగా మల్లిపెద్ది కమలాకర్, సెక్రటరీగా అబ్బూరి సునీల్ తదితరులు ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షుడు తోటమల్ల రమణమూర్తి పాల్గొన్నారు.

మంచినీటి బోరు వేయించాలని వినతి

బూర్గంపహాడ్, మార్చి 20: మండలంలోని కృష్ణసాగర్ పంచాయతీ ఊర్ల దోసపల్లి గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కారం కోసం బోరు వేయించండి మహాప్రభో అంటూ గురువారం ఐటీడీఏ పీవో రాహుల్‌ను గ్రామస్తులు కలిసి విన్నవించారు. విన్నవించారు. గ్రామంలో 42 కుటుంబాలు జీవిస్తున్నాయని, ఒకే చేతి పంపు ఉండడంతో వేసవి రావడంతో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. పీవోకు వినతిపత్రం అందించిన వారిలో గ్రామస్తులు పద్ధం రాజు, ముస్కి చుక్కయ్య, నూపా మంగయ్య, రవ్వా జోగయ్య, గుండి చిన్నజోగయ్య ఉన్నారు.

BEFORE THE NATIONAL COMPANY LAW TRIBUNAL HYDERABAD BENCH, HYDERABAD
Company Petition No.16/241/HDB/2024
IN THE MATTER OF THE COMPANIES ACT, 2013
AND
IN THE MATTER OF KATTA CORP. PRIVATE LIMITED
Between:
Madhav Srinivasa Venu Kondapalli & another. ...Petitioners
AND
Katta Corp. Private Limited, Rep. by its Director & others. ...Respondents
To
Jagadeesh Katta, S/o. Katta Subbiah, Aged about 61 years, Occupation: Managing Director, R/o. 62/1, Burgumpahad Village & Mandal, Badradri Kothagudem District, Telangana.
Notice is hereby issued pursuant to the order of the Hon'ble National Company Law Tribunal Hyderabad Bench, in Company Petition No. 16/241/HDB/2024 filed by Madhav Srinivasa Venu Kondapalli & another against Katta Corp. Private Limited, Rep. by its Director & others posted on 04-04-2025 for your appearance at 10-30 a.m. on failure to appear before the Court the matter will be decided by the Hon'ble Court as per Law.
(BY THE ORDER OF THE COURT)
RAMAKRISHNA K.,
E.KURUMURTHY, Advocates
Plot No. 73, GA-I, SBH Colony, Saidabad, Hyderabad.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-330663-All

PLOT FOR SALE
★విజయవాడ హైవే చౌటుప్పల్ దగ్గర RRRకు ఆనుకుని ఉన్న HMDA వెంచర్‌లో 167 గ॥ 22 లక్షలు మాత్రమే. ఫ్రీ రిజిస్ట్రేషన్. 9154102338.
NT-331068

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

PUBLIC NOTICE
Under the instructions of my client M/S Shriram Finance Ltd, **KOTHAGUDEM** Branch Rep. by its Branch Manager it is stated that **PASIKANTI RAM MOHAN** S/o. Narasimha Rao, **Aged :60**Years, Occ : Private Employee, **R/o.** H.No.1-2-168,Old Kothagudem,Kothagudem Mandal, Bhadradri Kothagudem District is creating mortgage against his property shown below as security for the proposed trade Loan. If anybody having any objection they can send the objections to me or to my client within **5** days from the date of publication of this notice and further objections if any shall not bind my client.
PROPERTY TO BE MORTGAGED
Vacant house plot of an extent of 777.77 Sq. yards or 650.31